*The Regional Office*

THE VAUHINI PICTURES LTD. 1943

(H. O. MADRAS)

GANDHINAGAR :: BEZWADA

వసంత్ ఫిలింస్ బొంబాయి ప్రజంటున్న

* శ్రీనివాసరావు, బి. ఏ.

* డి. సుభద్ర

* టి. శాంతాదేవి

* కె. సూర్యనారాయణ



# పతిభక్తి

# రాబోవు తెలుగు చిత్రములు

## గరుడ గర్వభంగం
డైరెక్టరు: జి. బలరామయ్య

భానుమతి, గగ్గయ్య,
రామకృష్ణశాస్త్రి

## — పంతులమ్మ —
డైరెక్టరు: జి. రామబ్రహ్మం

లక్ష్మీరాజ్యం,
ఉమామహేశ్వరరావు,
గిడుగు శీతాపతిరావు

## — సీతమ్మ —
డైరెక్టరు: తాండ్ర

సి.యస్.ఆర్. రామానుజాచారి (గృహలక్ష్మి)
సూరిబాబు, జయశ్రీ, లలితాదేవి

## మిస్. శకుంతల
డైరెక్టరు: పి. శ్రీనివాసరావు
BA

శ్రీమతి వసుంధరాదేవి,
పి. యస్. శ్రీనివాసరావు,
బి. ఏ.

## భీష్మ
డైరెక్టరు Ch. నారాయణమూర్తి
B.A.

గగ్గయ్య, పారుపల్లి,
కుమారి, వరలక్ష్మి

——బుక్కింగు వివరములకు——

## పూర్ణా పిక్చర్సు

గాంధినగర్ ☐ ☐ బెజవాడ

శ్రీ కన్యకా ప్రెస్, బెజవాడ.

# పాత్రలు

| | | |
|---|---|---|
| పి. యస్. శ్రీనివాసరావు, బి ఏ., | | గోపాల్ |
| బి. టి. మూర్తి | ... | శేఖర్ |
| మేడూరి సుబ్బారావు | ... | శోభనం |
| తాతాచారి | ... | శాంతారావు |
| కె. రాజగోపాలసూరి | ... | ముకుందరావు |
| కె. సూర్యనారాయణ | ... | దీక్షితులు |
| జంపన. ఎం.ఎ.,బి.యిడి. | ... | డాక్టరు |
| మాస్టరు మాధు | ... | మాధు |
| కృష్ణ | ... | కృష్ణ |
| దాసరి సుభద్ర | ... | లలిత |
| టి. శాంతాదేవి | ... | ప్రేమ |
| లీలాకుమారి | ... | కమల |
| కనకరత్నం | ... | దీక్షితులభార్య |
| లలిత | ... | నర్తకి |

# ★ పతిభక్తి ★

"పతియే దైవము భారతాంగనకు
ఇతరదైవముల నేలాకొలువన్"

—అన్నది ఒక పురాణకాలంనాటి పుణ్యస్త్రీ.

ఆకాలంలో సహగమనంచేసే సాధ్వీమణులున్నారు. కుష్ఠురోగి అయినపతిని నిష్ఠగా సేవించిన సుమతులున్నారు. తన భర్త సత్యనిరతికై తాను అమ్ముడుబోయిన చంద్రమతులున్నారు. ఇది నూతనయుగం. నవీనభావగర్భితం. హేతువాదమయ ప్రపంచం. ఇప్పుడు అంతటి మానవతులు ఉన్నారా? అనే సందేహం కొంతమందికి కలగవచ్చును కాని దేవుడు ఉన్నాడు అనేది ఎంతసత్యమో ఇదీ అంతే. పతివ్రతలే లేకపోతే యీపాటికి భూమిక్రుంగిపోదూ? కాలచక్రం టక్కుని ఆగిపోదూ? కనుకనే మహాపతివ్రతల జీవిత సంఘటనలను ఎన్నిరూపాలుగా చిత్రించినా చర్విత చర్వణంగా ఉండవు.

* * *

ప్రేమించి పెండ్లి చేసుకోవడమా?
పెండ్లి చేసుకొని ప్రేమించడమా?

ఈ సమస్యే యీకథావస్తువుకు ప్రాతిపదిక.

---

వస్తోంది! — వేచిఉండుడు!

కాంతారావు రబ్బరు ఎస్టేటు ప్రొప్రయిటరు. అతని అల్లారు ముద్దుబాలిక లలిత. ముకుందరావు అతని మేనేజరు. మేనేజరు కొడుకు గోపాలునకు లలితనుయిచ్చి వివాహంచేసి లెస యావదాస్తి వారికి సంక్రమింప జెయ్యాలని ముకుందరావు గోపాలుని పెద్దచదువుకు ఇంగ్లండుపంపాడు. కాని గోపాలు సీమనుంచివస్తూ స్టీమరులో తన సహాధ్యాయిని అయిన ప్రేమను కలసికొన్నాడు. చదువుకొన్న నాగరిక యువతి ప్రేమ. ఆ క్షణమే గోపాల్ హృదయం దొంగిలించుకొంది. వాళ్ళఅనురాగం కళ్ళచూపులనుంచి కౌగిలింతలవరకూ వచ్చింది. మానసికంగా వారిద్దరికీ పెళ్ళిఅయిందని వారి హృదయాలు మంత్రాలు పఠించినవి.

ఇటు కాంతారావు లలితను గోపాల్కుయిచ్చి పెళ్ళి చెయ్యటానికి ముహూర్తం నిశ్చయించాడు. గోపాల్ లలితలను సమావేశం చేశారు. ఒకరినొకరు చూచుకున్నారు. కాని ఆ చూపులలో లలిత ఆశాలతపాదులు పెట్టలేదు.

"ఇదేమిటి బలవంతపుపెళ్ళి" అని తండ్రితో గోపాల్ మొరపెట్టుకున్నాడు. "ధర్మార్థ కామమోక్షాలు యీ వివాహంతో వస్తాయి" అని ముకుందరావు ఆజ్ఞాపించాడు. అటు తండ్రిఆజ్ఞ కాదనలేడు. ఇటు ప్రేమను విడనాడలేడు. ఇక్కడ లలితాగోపాలులకువివాహంఅయింది. అక్కడ ప్రేమ-వియోగ బాధ సహించలేకపోయింది.

కాంతారావుకు శేఖర్ మేనల్లుడు. మేనరికం వదలి పెద్ద సంబంధం యిచ్చుకున్నాడని శేఖరునకు అసూయ. అదీగాక యావదాస్తి లలితకు అంకితం అయ్యేవిల్లు నామా వ్రాయబ

ంది. ప్రభువు కావలసినవాడు బాలుడ అగునా? కుట్ర ప్రారంభం అయింది. కాంతారావుగారికి గరళంపోసి చంపించాము. విల్లు అపహరించాడు.

పాపం లలితకు యిదంతా తెలియదు. తనకు గోపాలుడే లోకం కాని, గోపాలునకుమాత్రం తాను మనసార ప్రేమించిన ప్రేమమే జీవిత పరమావధి. ఆ స్తిఅంతా తనకు వచ్చేటట్లుగా శేఖరు విల్లుమార్చుకొని ప్రేమకుసగం ఆ స్తియిస్తావని ఆశచూపి ఆమెఅభిమానానికి పాత్రుడయ్యాడు. వినయంలేనివిద్య ఎంత వుంటేనేమి? నీతిలేని నాగరికత ఎందుకు?

ప్రేమమీద మోహంతో పరవశుడైన గోపాల్, ఇంట్లో యిల్లాలు, లలితను బాధించుచుండెను. చివరకు ఆమెను వెళ్ళగొట్టెను. లలిత గురుసమానుడైన దీక్షితులుగారి ఆశ్రయమును చేరెను.

గోపాలుడు "రిసెర్చి" పనిలో శేఖరు కుట్రవల్ల దృష్టిని కోలుపోయెను.

పాపం గ్రుడ్డివాడైన గోపాలునియెడ ప్రేమనిరాదరణ చూపెను.

"గ్రుడ్డివాణ్ణికూడా కొంగుముళ్ళు వేసుకొని ఆత్మవంచన చేసుకొనే అబలను కానునేను" అన్నది ప్రేమ. గోపాలుడు నిరాశ్రయుడైనాడు. వీధిలో భిక్షమెత్తుకోవలసిన పరిస్థితికలిగింది. తనను ప్రేమించిన ధర్మపత్నిని వదలివేయడం, తాను ప్రేమించిన, ప్రేమ, తనను పరాభవించడం, ఇంతకంటె కాముకునకు రాదగిన కష్టం వేరేముంది?

ఇపుడు పూర్వస్మృతి — కర్మసిద్ధాంతం — అత్యాచ

సరే భర్తయే దైవంఅని తలచి భర్తను వెదకుచూ బయలు దేరింది. వాడవాడలా తిరిగింది. పతిలేకున్న ఆమెకీలోకమే లేదు.

ఇక్కడ ప్రేమా-శేఖరులకు తాత్కాలికంగా దాంపత్యం కుదిరింది. శేఖరుకు డబ్బు కావలసివచ్చింది. ప్రేమవద్దనున్న విల్లు ఋస్తే ఆస్తులను వశంచేసుకుందా మనుకొన్నాడు శేఖరు. కానీ కుట్రఅంతా ఎదురుతిరిగింది. ప్రేమముందు తన వాటాయిమ్మంది. శేఖరు ముందు విల్లుయిమ్మన్నాడు. వాదం ముదిరింది. చివరకి, శేఖర్, ప్రేమను రివాల్వరుకు గురిచేశాడు. తాను పోలీసుల వశమయినాడు. ఇట్టి జీవితాలన్నిటికీయిలాంటి ప్రతిఫలాలే సంభవిస్తుండటం సహజంకాదా!

అక్కడ దుష్టశిక్షణ అయింది — ఇక్కడ శిష్టరక్షణ.

లలితాగోపాలులు సమావేశమయ్యారు.

"నిన్ను కష్టపెట్టిన దుర్మార్గుణ్ణి. అంధత్వం అనుభవిస్తున్నాను." అని విచారపడ్డాడు గోపాల్.

"నామంగళసూత్రమహిమచే మీకు వెలుగూవస్తుంది. మనం సౌఖ్యమూ పొందుతాము" అని అతని పాదసేవ చేసింది లలిత.

"వైద్యోనారాయణోహరిః" వైద్యుడు గోపాలునకు ఆపరేషను ద్వారా దృష్టిప్రసాదించాడు. ఆలుమగలు ఐశ్వర్యంతో తులతూగారు.

*　　*　　*

ప్రేమించినదాన్ని పెళ్ళిచేసుకోవాలా?

పెళ్ళిచేసుకొన్నదాన్ని ప్రేమించాలా?



# పాటలు

□

## గోపాల్

జయమేదో వేగనవేరా-యశమేదో
వేగనవేరా॥
జీవా నీవీయిలలో నీ ॥జయ॥
మమతనుత్యజించరా-లేరా శుభమగురా
కామక్రోధముల-నావల ద్రోసి-
చరించుమటె సుఖమౌరా
పావనమౌ-దారిన్ గనా
ప్రేమయె సుఖసాధనమని తెలసి
ప్రేమమయుడవై ఈభువిమనవా
బీదలసాదల సమగతిజూచే
బ్రతుకే-భాగ్యము గాదా ॥జయ॥

## గోపాల్ - ప్రేమ

ప్రేమలుపొంగె వెన్నెలనిండె
ప్రేమమయామృత సుఖమును గ్రోల
ప్రేమతో కోయిల పాటలు తేనె
ప్రేమికా గ్రోలుమా
ప్రేమేజగమున జీవితాశ
ప్రేమమయామృత సుఖమును గ్రోల ॥ప్రే॥

ప్రేమతో బాలా
ప్రేమింతు బాలా-ప్రేమమయే జీవనమని బాలా
ప్రేమయెగా-జీవనమాలా
ప్రేమయెగా జీవన నావా
ప్రేమమయామృత సుఖమునుగ్రోల
ప్రేమగా॥

చిన్ని - బావ

చిన్ని __ నేవెలిపోతా లేపల్లెకుబావా హో హో హో
మొంగుడొద్దు ఈకాపురమొద్దు ॥వెలి॥
బావ __ విరహాతాపము సైచనె చిన్ని
చిన్ని __ నోరువాయ లేదురనీకు
మొగుడొద్దు ఈకాపురమొద్దు ॥వెలి॥
బావ __ వేరింటికాపురమెడతా - నేచీరలు రైకలు కొంటా
చిన్ని __ పిల్లానేదీ - వాకలినేదే - కాపురమేటిరబావా ॥వెలి॥
అత్తనన్ను తంతాది - మామయ్య కొడతాడే
బావ __ అమ్మేటి - బాబేటి - నీవేనా దేవతవే
దండమెడతా - రక్షించవే
చిన్ని __ పోదాములేరా - బావా
పాలు - పెరుగు వెన్న అమ్మిజీవిద్దాం లేపల్లెలోన
మనమెలిపోదాం లేపల్లెకులేవే హో హో హో

లలిత

ప్రేమమయమే జగతీఅహో
హృదయమ్మే పొంగెను గాదె నా
ప్రేమపూజా జేసితరింతు
ప్రేమజ్యోతి వెలిగించెదవాహో ॥ప్రే॥
స్వాగతమిదెగా - ప్రియునకు నా
మదిగలకోరిక లీడేరునుగా
మామకజన్మ సఫలత గాంచెను
పతిపదసేవయె - పరమావధిగా
సతినై సలిపెదగా సేవలు
సుఖియించెదనే మోదముమీరగ
ప్రియుని జేరెదగా యికనా ॥ప్రే॥

గోపాల్

మధురతి ప్రేమజీవనా నాలో వెలిగెడి జ్యోతివి
నీవెగా వెమోహిత ॥మ॥

### లలిత

ఏలనే కోయిలా - ఈవేళ నీగోల
పడుచుతనమేలనే - వలపుగులు కేలనే
కూయుచున్న నీకూత - కోతకోయు నేలోన ॥ఏ॥
కలలసుఖమును గ్రోలగా కలవరింతలు గలిగెగా
శశికాని బ్రతుకులో - విషపుమంటలు రేగె
కూయుచున్న నీకూత - కోతకోయు నేలోన ॥ఏ॥

### కమల

ఏమోయి కోయిలా - రావోయి కోయిలా
ఆటలలో పాటలలో - సాటివే అహహా సాటివే
నాతో సాటివే ॥ఏ॥
ప్రేమజగమె విలాసమెసగా
పాలించు నాతో సాటివే అ ఆ ఆటలలో ॥ఏ॥
వేషాలు వేయు నాతో వేషమ్ము నేర్వగలవె ॥ఏ॥
లోకాలవలపులోనె - తేలించు నాతో
ప్రేమవిని ప్రేమగని - ప్రేమనొసగగా
రాగాలు తీయగలవె రాగాబ్ధి తేలగవె
లోకాలవలపులోనె - తేలించు నాతో
ప్రేమజగమె విలాసమెసగ
పాలించు నాతో సాటివె అ ఆ ఆ ॥ఏ॥

### పద్యం - దీక్షితులు

కష్టసుఖములు సృష్టిలో కలసియుండు
మండుటెండలో మల మల మాడిపోవ
పరియ దేవిగ్మలానంద పంథఃసృష్టి
కష్టములు వెనువెంట సుఖమ్ము నిజము॥
సతికి పతిసేవకంటెను శాంతి లేదు
పతియె దైవమ్ము - పతియే ప్రాణదాత
పతికొరకెన్ని కష్టముల్ పడిన గాని
పొందగలవమ్మ శాశ్వతానందమీవు॥

## గోపాల్

నా బ్రతుకే యిటులాయె జగతి ||నా||
ఏదిగతి ఏదిగతి ఏదిగతి యిక ఏదరిలేదా
ఇలలో జీవితమే బరువాయె
ప్రేమ_యేయిటు మోసముజేసె
ఆశాపాశాబంధముతీర
పతియే బాధపడెనో ||నా||
ఆగేలా దేవా ననుగావా
జగతిని నాకే దారియెలేదా
పాపమతిని నా _ పాపముబాపి
మనమంధమయమే - జగమంధమయమే
జేరలేనా నీదరినే ||నా||

## గోపాల్ లలిత - డైలాగ్

పతియే సతికిల గతియౌ
సతియే పతికిల గతియౌ
శుభావహమౌ - సంసారములో ||పతి||
జీవనదాత _ భారతమాత
సేవా సేయా - కోరగదే
పతివతులే భువి సేవలుసేయు
స్వాతంత్రమే పొందలేమె ||పతి||
పీడగనేలా _ జన్మహక్కుల
దాస్యదేవతకు _ బలికానేలా
త్యాగభూమికై - ప్రాణములీయ
ధీర వీర జయ _ భారతజనులే
శౌర్యము జూపింపలేరా||

# పతిభక్తి

కథ:
తాండ్ర సుబ్రహ్మణ్యం

పాటలు - మాటలు
..వన యమ్. ఏ., బి. యిడి.

సంగీతము:
తాతాచారి

ఎడిటింగు:
శాంతిలాల్ సుకుక్

సహాయకుడు:
సదానందకావళే

అసిస్టెంటు డైరెక్టరు:
మేడూరి సుబ్బారావు

ఛాయాగ్రహణము;
కపాడియా

సహాయకుడు:
ఉదేశీ

శబ్దగ్రహణము:
జగతాప్

సహాయకుడు:
మహానాయక్

మేకప్:
మాస్టరు మాధు

ప్రొడక్షను మేనేజరు:
కె. రాజగోపాలమూర్తి

దర్శకుడు:
పి. యస్. శ్రీనివాసరావు, బి. ఏ.

స్టూడియో:
బాంబే స్టూడియోస్

— సోల్ డిస్ట్రిబ్యూటర్సు —

పూర్ణాపిక్చర్సు-బెజవాడ